RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఫిబ్రవరి : 07 బుధవారం సంపుటి : 28 సంచిక : 28




2లో

# 25 కుటుంబాలు టీడీపీ లో చేరిక

## ప్రభుత్వ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

- సబ్ కలెక్టర్ రాహుల్ మీనా





అగ్ని న్యూస్,మార్కాపురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీన తెలిపారు. మంగళవారం మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధులకు ఉపకరణముల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు, జిల్లా మేనేజర్ జి అర్చన అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు సహాయ సంస్థ చైర్మన్ ముంతాజ్ పటాన్ ప్రత్యేక అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం కోట్లాది రూపాలు వెచ్చిస్తూ అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందన్నారు.చైర్మన్ ముంతాజ్ పఠాన్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దివ్యాంగులకు చేస్తున్న పథకాలను వివరించారు. అందరూ సంఘటితమై ముఖ్యమంత్రి నీ ఆశీర్వదించాలని కోరారు.సభాధ్యక్షురాలు అర్చన మాట్లాడుతూ 2020 లో కేంద్ర ప్రభుత్వ సంస్థ అలింకో వారు మార్కాపురంలో ఉపకరణాలకు 157మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వారందరికీ మంగళవారం బ్యాటరీ ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్, చంక కర్రలు,

## వైసీపీ ప్రభుత్వంలో బీసీల పై పెరిగిన దాడులు

టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు



..2వ పేజీలో

# కలిసి పోరాడుదాం... వైకాపా ను ఇంటికి పంపుదాం...

- జయహో బీసీ సభ లో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర







..6వ పేజీలో

# వెలుగొండ ప్రాజెక్ట్ సమస్యల పరిష్కారానికై ధర్నా



అగ్ని న్యూస్,మార్కాపురం: సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వెలుగొండ నిర్వాసితులు ధర్నా నిర్వహించారు.వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు వెంటనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ చెల్లించాలని, తమకి ఇవ్వాల్సిన పట్టాలు ఇవ్వాలని వెలుగొండ నిర్వాసితులు డిమాండ్ చేశారు.2024 మార్చి నాటికి 18 ఏళ్లు నిండిన యువతకు ప్యాకేజ్ మంజూరు చేయాలనీ నిర్వాసితులు కోరారు. ప్యాకేజ్ పూర్తి కావడానికి అవసరమైన నిధులు ఈ బడ్జెట్ లోనే కేటాయించాలని డిమాండ్ చేశారు.అనంతరం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ను కలిసి వినతిపత్రం అందజేశారు.

# డాక్టర్ సూరిబాబును సన్మానించిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ఓపి సేవలు, ఆయుష్మాన్ భారత్ కార్డుల గురించి ప్రభుత్వ ఆసుపత్రికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవార్డులు ఇచ్చిన సందర్భంగా గిద్దలూరు అసెంబ్లీ బిజెపి నాయకులు డాక్టర్ సూరిబాబు ను సన్మానించారు. కొత్తగా నిర్మాణం జరిగే ప్రభుత్వ ఆసుపత్రి ని బీజేపీ కమిటీ ఇంజనీరింగ్ అధికారులు, డాక్టర్ లతో కలిసి సందర్శించారు.కమిటీ సభ్యులతో గిద్దలూరు నియోజకవర్గ బిజెపి నాయకులు నిర్మాణము త్వరగా పూర్తి చేయాలని కోరారు.మేఘ సంస్థ నిర్మిస్తున్న ఆసుపత్రిని సందర్శించి తొందరగా పూర్తి చేయాలనీ ఇంజనీరు శ్రీనివాస్, సందీప్ , డాక్టర్ సూపరెంటెంట్ సూరిబాబు , డాక్టర్ రమణా రెడ్డి బిజెపి నాయకులు కోరారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# 25 కుటుంబాలు టీడీపీ లో చేరిక

అగ్ని న్యూస్, ఒంగోలు: జనం కోసం జనార్ధన్ కార్యక్రమంలో భాగంగా కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చినిగే పోలిరెడ్డి, ఎన్ సుబ్బారెడ్డి, చినిగే శ్రీనివాసులరెడ్డి, తమ్మీ సాయి రెడ్డి, చినిగే సాయి రెడ్డి ఆ పార్టీని వీడి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరారు. వీరితో పాటు సుమారుగా 25 కుటుంబాలకు జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో బీసీల పై పెరిగిన దాడులు

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో బీసీ లపై దాడులు పెరిగిపోతున్నాయి అని, బీసీలను ఆదుకుంది చంద్రబాబే అని నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. త్రిపురాంతకంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమానికి భారీగా బీసీలు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రతి ఒక్కరికి అన్యాయమే జరిగిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో బీసీలపై దాడులు ఎక్కువయ్యాయని విమర్శించారు.

# ప్రభుత్వ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

చెవిటి మిషన్ లు ను ఉచితంగా అందచేశామన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం, దివ్యాంగులకు పెన్షన్ పెంపు, బ్యాటరీ ట్రై సైకళ్లు, మూడు చక్రాల స్కూటర్లు అందిస్తున్నట్లు తెలిపారు.విశిష్ట అతిథులుగామార్కెట్ కమిటీ చైర్మన్ షంషీర్ అలీ బేగ్, మున్సిపల్ చైర్ పర్సన్ బాలమురళీకృష్ణ, ఎంపిపి అరుణా చెంచిరెడ్డి, డివిజనల్ అభివృద్ధి అధికారి సాయి కుమార్,ఎంపీడీఓ తోట చందన, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మి ప్రసాద్ యాదవ్, దివ్యాంగులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ బి కే ద్వారా కందుల కొనుగోలుపై రైతులకు అవగాహన



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని గజ్జలకొండ ఆర్.బి.కే లో మంగళ వారం రైతులకు కందుల కొనుగోలు పై ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా కందులను 7వేల రూపాయల ప్రభుత్వ మద్దతు ధరకు కొంటుందని, అంతేకాకుండా బయట మార్కెట్ యందు ప్రభుత్వ మద్దతు ధరకు మించి ఉంటే, బయటి మార్కెట్ ధరకే ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందనిఏఓ రైతులకు తెలియజేశారు. ఉచిత గోనె సంచులు కూడా ప్రభుత్వం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే కంది పంట నాణ్యత ప్రమాణాలు తేమ శాతం 12, ఇతర వ్యర్థాలు 2 శాతం,కల్తీ గింజలు 3 శాతం,దెబ్బతిన్న గింజలు 3 శాతం లోపు ఉండాలని వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలనిఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో గజ్జలకొండ రైతు భరోసా కేంద్రం వి.ఏ.ఏలు యం.నవీన్ కుమార్, వెంకటేష్, గజ్జలకొండ గ్రామ రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో బిజెపి - అసెంబ్లీ ఇన్చార్జి పీవీ



అగ్ని న్యూస్, పొదిలి:ప్రజలందరి అండదండలు బిజెపికే ఉన్నాయని, వారి గుండెల్లో బిజెపి ఉందని, బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు తెలిపారు.దేశంలో ప్రధాని నరేంద్ర మోది చేస్తున్న అభివృద్ధిని చూసి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం పొదిలి పట్టణంలోని అమ్మవారి శాలలో జరిగిన కార్యక్రమంలో గాండ్ల సంఘం జిల్లా నాయకులు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు, కిరణ్ స్వామి, దాసరి లక్ష్మి, గుమ్మల సుబ్బారావు, సాదు వెంకట కోటేశ్వరరావు లు బిజెపిలో చేరారు.మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు, వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని ఆంధ్ర రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య భోగాల ఎర్రారెడ్డి ,కందుకూరి రామకోటయ్య పాల్గొన్నారు.

## శానిటరీ నాప్కిన్స్ పంపిణీ




అగ్ని న్యూస్, మార్కాపురం: విజయవాడ కు చెందిన జనక్రాంతి ట్రస్ట్ వారు మార్కాపురం లో సేవా కార్యక్రమాల్లో భాగంగా రెండు లక్షల విలువైన శానిటరీ నాప్కిన్స్ ను పంపిణీ చేశారు. మార్కాపురం లో వివిధ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీలకు వీటిని పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం శ్రీ రెడ్డి మహిళా కళాశాలలో ని 500 మంది విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్స్ ను పంపిణి చేశారు. ఈసేవా కార్యక్రమంలో సేవా కార్యక్రమ నిర్వాహకులు గోళ్ళ వరలక్ష్మి, ఇందుమతి ,కొల్లి విజయలక్ష్మి, చిలకల అపర్ణ శ్రీలత గుంటక వనజాక్షి, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరంపై మెరుపు దాడులు

- 11 లీటర్ల నాటుసారా స్వాధీనం.. 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
- ఒకరి అరెస్టు





అగ్ని న్యూస్, కంభం: బేస్తవారిపేట మండలం జగ్గంబొట్ల కృష్ణాపురం గ్రామ అటవీ ప్రాంతంలోని నాటుసారా స్థావరంపై మంగళవారం ఎస్ఐ నరసింహారావు మెరుపుడాడి చేశారు. నాటుసారా తయారు చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని, 11 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకున్నారు.నాటుసారా తయారీ కోసం సిద్దంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ నాటుసారా తయారు చేయడం, అమ్మడం నేరమని, ఎవరైనా తయారుచేస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా కో ఆర్డినేటర్ చెవిరెడ్డి ని కలిసిన దుగ్గెంపూడి

అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రకాశం జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మంగళవారం విజయవాడలో స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోనీ ఐదు మండలాలకు సంబంధించి నీటి ట్యాంకర్ యజమానులు బిల్లులు పడక ఇబ్బందులు పడుతున్నారని, నీటి ట్యాంకర్ల బిల్లులు మంజూరు చేయాలని కోరారు.అంతేకాకుండా, పెద్దారవీడు మండల అభివృద్ధిపై, పలు అంశాలు చెవిరెడ్డి తో చర్చించారు.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్ని విషయాలకు సానుకూలంగాస్పందించారని దుగ్గెంపూడి వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఓసీ యూత్ అధ్యక్షుడు గోవింద రెడ్డి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని కలిసిన వారిలో ఉన్నారు..


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఊరి దాహం తీర్చిన సర్పంచ్



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలం లోని మద్దలకట్ట లో నీటి ట్యాంక్ మోటార్ కాలి పోవడం తో రెండు రోజుల నుంచి నీరు రాక గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ గాలెమ్మ, వెంటనే మోటార్ ని బాగుచేసి మద్దలకట్ట ప్రజలకి దాహం తీర్చారు.మద్దలకట్ట ప్రజలుఅందరు గ్రామ సర్పంచ్ గాలెమ్మ కి,ఎర్వ మల్లికార్జున రెడ్డి కి అభినందనలు తెలిపారు

## 120 కుటుంబాలు టీడీపీలో చేరిక



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని శ్రీ విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి,ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, నియోజకవర్గ పరిశీలకుడు సుబ్బారెడ్డి సమక్షంలో కొమరోలు మండలం, నల్లగుంట్ల గ్రామానికి చెందిన పంకు మోహన్ యాదవ్ 120 కుటుంబాలతో సహా వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.తెలుగుదేశం పార్టీలో చేరిన మోహన్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.




## 48 గంటల్లో హత్య కేసును చేధించిన సీఐ ఆవుల




అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని బోడపాడు రోడ్డులో మూడు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందిన వ్యక్తిది హత్యగా పోలీసులు నిర్ధారించారు.సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకొని విచారించిన సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, హత్య వివరాలు వెల్లడించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.మార్కాపురం పట్టణానికి చెందిన నల్లబోతుల రవి శేఖర్,మోతుకూరి పవన్ కుమార్ లు నేరం అంగీకరించడంతో నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. మీడియా సమావేశంలో ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

## ఎస్టీయు మండల కమిటీ అధ్యక్షులుగా తూంపాటి వెంకట రమణ





అగ్ని న్యూస్,మార్కాపురం:ఎస్టీయు నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షులు గా తూంపాటి వెంకట రమణ, గౌరవ అధ్యక్షులు గా పిలిప్,ప్రధానకార్యదర్శి గా హుమంతరావు,ఆర్థిక కార్యదర్శి గా రవికుమార్,ఉపాధ్యక్షులు గా రామక్రిష్ణలను ఎన్నుకున్నారు.





పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511



# కలిసి పోరాడుదాం...

# వైకాపా ను ఇంటికి పంపుదాం...

అగ్ని న్యూస్,మార్కాపురం: మిత్రపక్షాలు కలిసికట్టుగా పోరాటం చేసి, దుష్ట వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ని ఇంటికి పంపుదాం అని మాజీ మంత్రి, టీడీపీ నాయకులు కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మండలంలోని రాయవరంలో మంగళవారం నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఒక్కసారి అవకాశం ఇవ్వమని అధికారంలోకి వచ్చిన జగన్,ప్రజలను నిలువునా ముంచినాడని ఆరోపించారు. జగన్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధి పాతాళానికి పోతుంది అని పేర్కొన్నారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గం లో అధికార వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అరాచకాలు అందరికీ తెలిసిందే అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జీ ఇమ్మడి కాశీనాథ్, టీడీపీ మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జీ కందుల నారామిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు వక్కలగడ్డ మల్లిఖార్జున్, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, తెదేపా యువ నాయకుడు కందుల విఘ్నేష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


RIMS IIT ACADEMY
GATE WAY TO SUCCESS

RIMS
IIT - JEE & NEET
ACADEMY
ROOTS INSTITUTE OF MATHEMATICS & SCIENCES
Regd : 998/2022
Vasantha Nagar, Beside Current Office, Tarlupadu Road, MARKAPUR
Director : D.Srinivasa Reddy
MSc.,M.Phil.,M.Ed
Associate Professor Of Mathematics
9912854085 - 99662 27409

ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా

ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం

THE EDGE IN KNOWLEDGE



A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur

KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI



A.KRISHNA CHAITANYA
Sec & Correspondent

| | |
|---|---|
| B.TECH | |
| CSE | - 180 |
| ECE | - 90 |
| AI&ML (Artificial Intelligence & Machine Learning) | - 60 |
| CSE-AI (Artificial Intelligence) | - 60 |
| Civil | - 30 |
| M.TECH | |
| VLSI & EMBEDDED SYSTEMS | - 18 |
| MBA | - 60 |

100% PLACEMENTS

EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM

Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam

మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)